# COMMUNIST PARTY OF INDIA (MARXIST)
## Telangana State Committee

M.B.Bhavan, H. No.1-1-60/2, RTC 'X' Roads, Hyderabad -20.
Ph. 040- 27665011 /12, Fax : 27665013, Email-cpimtelangana@gmail.com


తేది: 08.10.2021

# ఎస్వీ నర్సయ్య మరణం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు

ప్రముఖ సివిల్ ఇంజనీర్, అభ్యుదయవాది, కమ్యూనిస్టు అభిమాని కామ్రేడ్ ఎస్వీ నర్సయ్య అనారోగ్యంతో బాధపడుతూ ఈ రోజు బెంగుళూరులో మరణించారు. వీరి మరణంపట్ల సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కమిటీ సంతాపం తెలియజేస్తున్నది. కామ్రేడ్ నర్సయ్య తెలంగాణ సాయుధ పోరాట వివరాలను సేకరించి తెలంగాణ నుండి విజయవాడ ఆఫీసుకు చేర్చేవారు. సాయుధ పోరాటం ముగింపు తర్వాత నర్సయ్య తెలంగాణలో సీపీఎం అభిమానిగా, కమ్యూనిస్టు ఉద్యమానికి తోడ్పాటునందించారు. హైదరాబాదు సుందరయ్య విజ్ఞాన కేంద్రం భవనం నిర్మాణంలో పాలుపంచుకున్నారు. పార్టీ, ప్రజాసంఘాలకు అండగా ఉంటూ సహాయ సహకారాలు అందించేవారు. పార్టీ రాష్ట్ర కార్యాలయం ఎంబీ భవన్‌కు ఆర్కిటెక్చర్‌గా ఉండి భవన నిర్మాణానికి అన్ని విధాల తోడ్పాటునందించారు. ఆ తర్వాత అతను బెంగుళూరులో స్థిరపడి కమ్యూనిస్టు ఉద్యమానికి సహకరించారు. పార్టీ అభివృద్ధి కోసం సలహాలు సూచనలు ఇచ్చారు. నర్సయ్య మరణం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు. వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేస్తున్నది.

(తమ్మినేని వీరభద్రం)
రాష్ట్ర కార్యదర్శి